క్లుప్తంగా

విద్యార్థినికి చేయూత



చెక్ అందజేస్తున్న రామారావు

కల్లూరు: పేద విద్యార్థినికి స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత అందించింది. కల్లూరు అంబేడ్కర్ నగర్‌కు చెందిన వేల్పుల ఆనందకుమార్, పద్మ దంపతుల కుమార్తె చిన్ని భద్రాచలంలో నర్సింగ్ తృతీయ సంవత్సరం చదువుతోంది. కళాశాలలో ఫీజు చెల్లించే ఆర్థిక పరిస్థితి లేకపోవడంతో ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావును సంప్రదించగా రూ. 75 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ మేరకు దాతలకు చిన్ని, ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ


వర్ష


గోపి

మధిర: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో మధిరకు చెందిన కొత్తూరు సాయివరుణ్‌తేజ్ 99.79 పర్సంటైల్‌తో ఆలిండియా స్థాయి 320వ ర్యాంకు సాధించాడు. పదో తరగతి వరకు మధిర శ్రీచైతన్య పాఠశాలలో చదువుతుకున్న ఆయనను విద్యార్థిని పలువురు అభినందించారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మామిళ్లపల్లి వర్ష 92 శాతం, పీట్ల గోపి 81శాతం పర్సంటైల్ సాధించినట్లు ప్రిన్సిపల్ బి.జైదాస్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపక బృందం అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కారేపల్లి: కారేపల్లి క్రాస్‌రోడ్డు 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో కారేపల్లి 11 కేవీ టౌన్ ఫీడర్ మరమ్మతుల దృష్ట్యా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సురేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కారేపల్లి టౌన్‌తో పాటు, రామలింగాలపల్లి గృహ, వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా నిలిపివేయటం జరుగుతుందని పేర్కొన్నారు.

అదుపు తప్పి కారు బోల్తా

పెనుబల్లి: అదుపు తప్పి కారు బోల్తా కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలైన ఘటన మండల పరిధిలోని కుప్పెనకుంట్ల జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకుంది. ఏలూరుకు చెందిన పల్లెల వీరభద్రరావు ఆయన తండ్రి చలపతిరావు మద్దుకూరిలోని కుమార్తె ఇంటికి వచ్చి కారులో తిరుగు వెళ్తుండగా రహదారిపై కారు బోల్తా కొట్టింది. దీంతో వీరభద్రరావు, ఆయన తండ్రి చలపతిరావుకు గాయాలు కావడంతో క్షతగాత్రులను స్థానికులు ఆస్పత్రికి తరలించారు.

పశువులకు టీకాలు

ముదిగొండ: మండలంలోని వనంవారికిష్టాపురం, రాఘవాపురం, ముదిగొండలలో శనివారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. రాఘవాపురంలో కార్యక్రమాన్ని పశుసంవర్ధకశాఖ ఏడీ ఎస్పీ బాబు పరిశీలించారు. పశువైద్యాధికారులు అశోక్, రమేష్ పాల్గొన్నారు.

శ్మశానవాటిక స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

కారేపల్లి: మండలకేంద్రంలోని అంబేడ్కర్ నగర్ కాలనీవాసులకు చెందిన ఎస్సీ శ్మశానవాటికను కొంతమంది వ్యక్తులు ఆక్రమణకు పాల్పడ్డారని ఆరోపిస్తు సింగరేణి తహసీల్దార్ సంపత్‌కుమార్‌కు కాలనీవాసులు శనివారం ఫిర్యాదు చేశారు. అనంతరం శ్మశానవాటిక సమీపంలో నిరసన దీక్షలు చేశారు. ఈ మేరకు తహసీల్దార్ ఆర్ఐ నరసింహారావులతో కలిసి శ్మశానవాటిక హద్దులను పరిశీలించారు. ఆదెర్ల అంజయ్య, ఆదెర్ల శంకర్, నాగరాజు, ఉపేందర్, శ్రీను, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కేంద్రాల్లోనే మద్దతు ధర

చింతకాని: రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే పంటలకు మద్దతు ధర లభిస్తుందని ఐకేపీ ఏపీఎం శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని కొదుమూరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఐకేపీ గ్రామసమాఖ్య అధ్యక్షురాలు బాలగాని త్రివేణి, ఏఈఓ ఆయేషా, పంచాయతీ కార్యదర్శి రాజేష్, సీసీలు భాస్కర్, అనురాధ, నాయకులు గోపీ, పెంట్యాల అప్పారావు, వేముల సతీష్, చిట్టిమోదు ఆదినారాయణ పాల్గొన్నారు.

అధ్వానంగా రోడ్లు

కారేపల్లి: మండలంలోని గ్రామాల్లో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయని సీపీఎం నాయకులు అన్నారు. ఈ మేరకు శనివారం అనంతారం గ్రామం నుంచి గేటు కారేపల్లి రైల్వేగేటు వరకు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. నాగేశ్వరరావు, నరేందర్, దేవప్రకాశ్ ఏకాంబరం, రాయమల్లు, అన్నారపు కృష్ణ, యాసిన్ తదితరులు ఉన్నారు.

ఆంధ్రా ట్రక్కు.. తెలంగాణ ఇంజన్!

సరికొత్త రీతిలో ఇసుక దందా

- యథేచ్ఛగా రాత్రి వేళల్లో ఆంధ్రా నుంచి అక్రమ తోలకాలు
- ట్రక్కులు తెలంగాణలో వదిలేస్తున్న వైనం
- పట్టించుకోని అధికారులు


బోనకల్ పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్లు

బోనకల్: ఆంధ్రాప్రాంతం నుంచి ఇసుక అక్రమ రవాణా అడ్డూ అదుపు లేకుండా యథేచ్ఛగా కొనసాగుతోంది. రెవెన్యూ అధికారులు నిబంధనలు విధించినప్పటికీ లెక్కచేయకుండా ఇసుక తోలకాలు జరుపుతూనే ఉన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, కలకోట, రాయన్నపేట, మోటమర్రి గ్రామాలలో ఉన్న మున్నేరు ఇసుక రీచ్‌ల నుండి ఇసుక తీసుకెళ్లాలంటే కూపన్ ఉండాలని, అది కూడా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకే వినియోగించాలనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాటిని బేఖాతర్ చేస్తూ ఇసుకాసురులు అధికారుల కళ్లు గప్పి రాత్రి సమయాల్లో ఇసుక తరలిస్తున్నారు. అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ప్రజలు బాహాటంగా చక్కర్లు కొడుతున్నాయి. ఇదిలా ఉండగా ఆంధ్రా ప్రాంతంలోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలంలోని లింగాల, పోలంపల్లి మున్నేరు నుంచి పెద్ద ఎత్తున రాత్రి సమయాల్లో ట్రాక్టర్లు, లారీలతో ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. ట్రక్కు ఇసుకను రూ.6 వేల నుండి 8 వేల వరకు విక్రయిస్తున్నారు. రెండు రాష్ట్రాలకు సరిహద్దు చెక్‌పోస్టు ఉన్నప్పటికీ ఇసుక అక్రమ రవాణా మాత్రం అరికట్టలేకపోతున్నారు. ఆంధ్రా ప్రాంతానికి ఆనుకుని ఉన్న చిరునోముల, చొప్పకట్లపాలెం గ్రామాల మీదుగా చెక్‌పోస్టును తప్పించుకుని రవాణా జరుగుతుంది. ప్రధానంగా దబ్బాకుపల్లి, వత్సవాయి పోలంపల్లి గ్రామాలకు చెందిన వారు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులు ట్రాక్టర్ యజమాని, డ్రైవర్లపై కేసులు నమోదు చేస్తున్నా దందా మాత్రం ఆగట్లేదు. ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్టు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

కొత్తరకం దందాకు శ్రీకారం..

ఆంధ్రా ప్రాంతం నుండి ఇసుక తరలించడంలో ఇసుకాసురులు కొత్తరకం దందాకు శ్రీకారం చుట్టారు. ఆంధ్రా నుంచి సరిహద్దు వరకు ఇసుకను పోసుకుని వచ్చి ట్రక్కులను విడిచిపెట్టి వెళ్తున్నారు. ఆ ట్రక్కులను తెలంగాణా ప్రాంతం వారు ట్రాక్టర్ ఇంజన్‌లకు తగిలించుకుని మండలంలో సరఫరా చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ఆంధ్రాలో ఇసుక రవాణాపై ఆంక్షలు లేకపోవడంతో ఈ రకమైన దందాను కొనసాగిస్తున్నారు. ఇటీవల మైనింగ్ అధికారులు దాడులు చేసినప్పుడు ట్రక్కు ఆంధ్రాది, ఇంజన్ తెలంగాణాది ఉండడంతో అవాక్కయ్యారు. అధికారుల కళ్లుగప్పి ఈ రకమైన దందాకు పాల్పడుతుండడంతో అక్రమ రవాణాను అరికట్టే నాథుడే లేకుండా పోయింది. బోనకల్ పోలీస్‌స్టేషన్ ఇసుక ట్రాక్టర్‌లతో నిండిపోయింది. తహసీల్దార్ జరిమానా విధించడంతో జరిమానా కట్టి మరుసటి రోజు నుండి మరలా యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చేస్తూనే ఉన్నారు.

కేసులు నమోదు చేస్తూనే ఉన్నాం..



ఆంధ్రా నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని కేసులు నమోదు చేస్తూనే ఉన్నాం. మార్చి, ఏప్రిల్ నెలల్లో 20కి పైగా కేసులు పెట్టాం. రాత్రి సమయాల్లోనే ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది. పూర్తిస్థాయిలో కట్టడి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– మధుబాబు, ఎస్సై, బోనకల్

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దుర్గాప్రసాద్, నాయకులు

బోనకల్/చింతకాని/ముదిగొండ: మధిరలోని రెడ్డి గార్డెన్స్‌లో ఈ నెల 21న జరగనున్న మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా ముదిగొండలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బోనకల్, చింతకాని కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్‌కుమార్, పర్సగాని సతీష్ శనివారం పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఎనభైకి పైగా కంపెనీల బాధ్యులు హాజరుకానుండగా, 5 వేల మంది ఉపాధి కల్పించడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి మొదలు ఆపై విద్యార్హత కలిగిన యువత సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ పలు గ్రామాల్లో నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు కందిమళ్ల వీరబాబు, వీరభద్రం, సౌజన్య, రాంబాబు, సైదులు, వెంకటేశ్వర్లు, కర్నాటి రామకోటేశ్వరరావు, మోదుగు సుదీర్‌బాబు, నవీన్‌రెడ్డి, జనప్రియకుమార్, సురేష్, రామకృష్ణ, పిల్లలమర్రి నాగేశ్వరరావు, బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ పక్వాడ్


సత్తుపల్లిటౌన్: సామూహిక సీమంతం..

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పౌష్టికాహారం ఆవశ్యకతను వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లిరూరల్: గంగారంలో..


కల్లూరురూరల్: చంద్రుపట్లలో..


చింతకాని: నాగులవంచలో సామూహిక సీమంతం

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి


ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ

కల్లూరు: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆర్డీఓ ఎల్.రాజేందర్ ఆదేశించారు. ఈ మేరకు మండల పరిధిలోని పుల్లయ్యబంజర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గన్నీ సంచులను రైతులు లాక్కున్నారంటూ ఆర్డీఓకు తెలిపారు. దీంతో విచారణ చేసి రికవరీ చేయాలన్నారు. మరో 20 వేల సంచులు కావాలని సివిల్ సప్లయ్ డీఎంకు ప్రతిపాదనలు పంపించారు. మిల్లులను తనిఖీ చేసి ధాన్యం దిగుమతులపై మిల్లర్లతో మాట్లాడారు. తహసీల్దార్ పులి సాంబశివుడు, ఏఓ ఎం.రూప, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ తదితరులు ఉన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలి

సత్తుపల్లిరూరల్: ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని డీజీఎం సోమశేఖర్‌ను కార్మిక సంఘం నాయకులు కోరారు. డీజీఎంను సింగరేణి సత్తుపల్లి జేవీఆర్ సీహెచ్‌పీ ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం కలిశారు. సీహెచ్‌పీ ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. అత్యధిక బొగ్గు రవాణా చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, జాయింట్‌సెక్రటరీ నాగప్రకాష్, రిషీశ్వరరావు, సీతారామరాజు, బాలాజీ, కోటేశ్వరరావు, రామకృష్ణ, రమేష్, వెంకన్న, నాగేందర్‌రావు, వెంకటేశ్వర్లు, నవీన్, రత్నాకర్, మురళీ, పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

- ఎమ్మెల్యే మట్టా రాగమయి


పాదయాత్రలో ఎమ్మెల్యే రాగమయి, నాయకులు

తల్లాడ: మహనీయుల త్యాగాలను నిత్యం స్మరించుకునే విధంగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. తల్లాడలో శనివారం రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ఆమె పాల్గొని జై బీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ఆమె ప్రసంగించారు. నియోజకవర్గంలో రూ.800 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లా మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో జిల్లాను అభివృద్ధి చేస్తున్నామన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

మండలంలో 70 మందికి మంజూరైన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రాగమయి అందజేశారు. తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీఓ సురేష్‌బాబు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డి, తూము వీరభద్రరావు ఉన్నారు.

రవాణా సులభతరం చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్


బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి: మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కల్పించటంతో పాటు, ప్రజలకు రవాణాను సులభతరం చేయటమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. ఈ మేరకు ఇలెందు– ఖమ్మం వయా కారేపల్లి, గేటుకారేపల్లి, కొత్త కమలాపురం మీదుగా నడిచే ఇల్లెందు ఆర్టీసీ డిపో బస్సు సర్వీసును ఉసిరికాయలపల్లి శ్రీ కోటమైసమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ బస్సులో సూర్యతండా గ్రామం వరకు ప్రయాణించారు. అనంతరం సూర్యతండా ప్రాథమికోన్నత పాఠశాలలో చంద్రళ్లగూడెం గ్రామానికి చెందిన అజ్మీర సామ్యానాయక్ దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పర్సా ట్రస్టు చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, ఎంఈఓ జయరాజు, హెచ్‌ఎం హర్యానాయక్, ఉపాధ్యాయులు వీరన్న, వనిజరాణి, రాంకోటి, శ్యామ్‌లాల్, వీరూనాయక్, గ్రామ కార్యదర్శి భార్గవి, హచ్చు, హర్యానాయక్, రాజేష్ ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి 'భూ భారతి'


బోనకల్: మాట్లాడుతున్న డీపీఓ ఆశాలత


ముదిగొండ: మాట్లాడుతున్న తహసీల్దార్ సునిత ఎలిజబెత్

బోనకల్: మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం భూ భారతి చట్టం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూ భారతి నియోజకవర్గ ప్రత్యేకాధికారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, తహసీల్దార్ పున్నం చందర్‌లు మాట్లాడుతూ... భూ సమస్యల సత్వర పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందన్నారు. ఎంపీడీఓ ఆర్.రమాదేవి, ఏఓ వినయ్ కుమార్, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ముదిగొండ: మండలపరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో భూ భారతి చట్టంపై అవగాహన సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ సునిత ఎలిజబెత్, ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, ఎంపీఓ వల్మికీ కిషోర్, సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి అధికారులు పాల్గొన్నారు.

25న అవగాహన సదస్సు..


వైరా: అధికారులతో సమీక్షా సమావేశం

వైరా: ఈ నెల 25 న వైరాలో నిర్వహించనున్న భూభారతి పై అవగాహన సదస్సుకు సంబంధించి శనివారం మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ కే వీ శ్రీనివాస్ మాట్లాడుతూ... స్థానిక కామిశెట్టి కల్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు నిర్వహించే సదస్సుకు మండల స్థాయి అధికారులంతా హాజరుకావాలన్నారు. ఎంపీడీఓ సంధ్యారాణి, ఏఓ మయాన్ మంజుఖాన్, ఏపీఓ అనురాద, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'రన్ ఫర్ జీసెస్' కార్యక్రమం


కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లు

సత్తుపల్లిటౌన్: నేషనల్ క్రిష్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన సత్తుపల్లిలో శనివారం రన్ ఫర్ జీసెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ పరుగును స్థానిక పోస్టాఫీస్ సెంటర్‌లో రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్ ప్రారంభించారు. వరప్రసాద్, నిర్మలాదేవి, నాగార్జున పింగలి సామేలు, నోటెల్, శాంసన్, యాకోబు, రవికిరణ్, సందీప్ గౌడ్, దేవసహాయం, విజయ్, రాజు, పాస్టర్లు పాల్గొన్నారు.

ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ ఆధ్వర్యంలో..

కల్లూరు: మండలకేంద్రంలో అసోసియేషన్ ఆఫ్ క్రిస్టియన్ కమిటీ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్‌ఎస్‌పీలో ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు పి.ఎనోష్‌కుమార్, ప్రేయర్‌సెల్ జిల్లా అధ్యక్షుడు టి.నిర్మల్‌కుమార్‌లు ప్రారంభించారు. ఏఐసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియాసెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, మండల అధ్యక్షులు ఎబినేజర్, ఫాదర్ సురేష్, భాస్కర్, సంజీవరావు, దయాకర్, పరంజ్యోతి, మహేష్, సమర్పన్‌పాల్, రాజశేఖర్, సుందర్ రాజు, జయరామ్, కెనడి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నీడపట్టునే ఆడుకోండి..

సత్తుపల్లిటౌన్: వేసవిసెలవుల్లో నీడపట్టునే ఆడుకుంటూ సెలవులను సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయులు నర్సింహా, కంభంపాటి వెంకటేష్, లాల్ అహ్మద్, శేషుకుమార్ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడేది కాంగ్రెస్సే..



పాదయాత్రలో నాయకులు

ఎర్రుపాలెం: రాజ్యాంగాన్ని కాపాడేది కాంగ్రెస్ పార్టీ అని పార్టీ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి జై బాపూ, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోపలు గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. శీలం శ్రీనివాసరెడ్డి, యరమల పూర్ణచంద్రారెడ్డి, హనుమంతరావు, అనుమోలు కృష్ణారావు, సాంబశివరావు, కృష్ణారావు, మురళీ ఉన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

సత్తుపల్లిరూరల్: ఈ నెల 21, 22వ తేదీల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ నిర్మాణ కార్మికుల రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం సత్తుపల్లిలో జరిగిన కరపత్రాలను పంపిణీ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, శ్రీను, రహీం, సత్యనారాయణ, వీరబాబు, వెంకటేశ్వరరావు, పుల్లారావు ఉన్నారు.

వక్ఫ్ చట్ట సవరణకు నిరసనగా ర్యాలీ

మధిర : కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టానికి నిరసనగా ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి, తహసీల్‌లో రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ ఇషాఅతి, ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, కోశాధికారి జనాబ్ షేక్ నాగుల్‌మీరా, నాయకులు జనాబ్ షేక్ గాలిబ్ సాహెబ్, జమీర్, షేక్ సైదులు, షేక్ మొహమ్మద్ రఫీ, నాగుల్ మీరా, జనాబ్ షేక్ మహబూబ్ పాషా, జానీమియా, సూరంశెట్టి కిషోర్, వెంకట రమణ గుప్తా, బెజవాడ రవిబాబు, పాపినేని రామ నరసయ్య ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

మధిర: ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నందున నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ వై.ప్రభాకర్ తెలిపారు. మాటూరు ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు శనివారం వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేయగా, నవోదయలో సీటు సాధించిన యక్కిటీల రేవతిని సన్మానించి వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం సీహెచ్.శ్రీహరి, ఉపాధ్యాయులు, సేఫ్ హ్యాండ్స్ ఫౌండేషన్ బాధ్యులు కల్యాణ్‌చక్రవర్తి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి


మాట్లాడుతున్న పాండు

సత్తుపల్లి: అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండు డిమాండ్ చేశారు. స్థానిక వీరవెంకయ్య భవనంలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 20 రోజులు గడుస్తున్నా మిల్లుల అలాట్‌మెంట్ లేకపోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. నాయకులు రావుల రాజబాబు, చావా రమేష్, శ్రీహరి, వలీ, భాస్కర్, ఝాన్సీ, వెంకట్రావ్ పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

తల్లాడ: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని మండల హోమియో వైద్యాధికారి నీలిమ అన్నారు. తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం పోషణ పక్వాడ, ఆయూష్ హోమియో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. యోగా ఇన్‌స్పెక్టర్ భవాణి, ఎంఎన్‌ఓ రాంప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరాలనుకునే గిరిజన బాలికల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రజిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పూర్తి చేసిన గిరిజన బాలికలు ఈ నెల 21 నుంచి కళాశాలకు వచ్చి నేరుగా దరకాస్తు చేసుకోవచ్చని పూర్తి వివరాలకు 9491063083, 9640947467నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ మేరకు దరకాస్తు చేసుకునే వారికి వెసులుబాటుగా ఉండేందుకు సొసైటీ తరుపున క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశామని, కోడ్‌ను స్కాన్ చేసుకోగానే అప్లికేషన్ ఫాం వస్తుందని, దానిని డౌన్‌లోడ్ చేసి నింపి అవసరమైన జిరాక్స్‌లను జతచేసి కళాశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఉచిత వైద్యశిబిరాలతో పేదలకు మేలు

మధిర: పేదల ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలతో మేలు జరుగుతుందని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అన్నారు. మధిరలోని టీవీఎం పాఠశాలలో గ్రేస్ ఆస్పత్రి, అమ్మ ఫౌండేషన్ సహకారంతో కాంగ్రెస్ నాయకులు శనివారంఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. వైద్యం ఖరీదైన ప్రస్తుత తరుణంలో కార్పొరేట్ వైద్యసేవలు ఉచితంగా అందిస్తున్న గ్రేస్ ఆస్పత్రి యాజమాన్యాన్ని అభినందించారు. కాంగ్రెస్ మండల, పట్టణ, బ్లాక్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణ గుప్తా, చావా వేణు, వైద్యులు వినయ్, విక్టోరియా, సురేందర్, సౌమ్య, అర్చనతో పాటు శీలం వెంకటరెడ్డి, శీలం విద్యాలత, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, ధారా బాలరాజు, వై.అనిల్‌కుమార్‌నెహ్రూ, మెండెం లలిత, మొండితోక నాగరాణి, సుధాకర్ పాల్గొన్నారు.

విరమణ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం


సన్మానిస్తున్న దృశ్యం

మధిర: మండలంలోని నాగవరప్పాడు యూపీఎస్‌లో ఎస్‌జీటీగా పనిచేసి పదవీ విరమణ పొందిన తోక కృష్ణయ్య దంపతులను శనివారం పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. హెచ్‌ఎం పురం సంగారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై.ప్రభాకర్, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సీహెచ్‌వీ రవికుమార్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణ రెడ్డి, పోలె సుధాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.